# గులాబీ జెండాకే ప్రజల మద్దతు

- ప్రతి ఇంటికీ రెండు సంక్షేమ పథకాలు
- ప్రజల సౌకర్యార్థమే ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు
- చీఫ్ విప్ వినయ్‌భాస్కర్
- కుమార్‌పల్లి మార్కెట్‌లో విస్తృత ప్రచారం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 15 : గులాబీ జెండాకు ప్రజలు అండగా ఉంటున్నారని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో రెండు, మూడు అందుతున్నట్లు వరంగల్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ కుమార్‌పల్లి మార్కెట్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో రోడ్ల మీద బండ్లు పెట్టుకొని అమ్ముకునే పరిస్థితి లేకుండా ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారన్నారు. కేసీఆర్ సుపరిపాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామన్నారు. ప్రజల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో పాటు వెజ్,నాన్‌వెజ్ మార్కెట్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.



కాజీపేట : బాపూజీనగర్‌లో యూత్ నాయకుడిని పార్టీలో ఆహ్వానిస్తున్న చీఫ్‌విప్

కుమార్‌పల్లి మార్కెట్‌తో తనకు 35 ఏళ్ల అనుబంధం ఉందన్నారు. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించుకొని కూమార్‌పల్లిని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఇక్కడ మా పార్టీ కార్పొరేటర్ లేకున్నా నిధులు కేటాయించి, అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అందరూ అండగా నిలిచి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 8వ డివిజన్ ఇన్‌చార్జి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నలుబోలు సతీశ్, 5వ డివిజన్ అధ్యక్షుడు బొల్లపెల్లి చందర్, సిద్ధం శెట్టి శ్రీనివాస్, బీఆర్‌ఎస్వీ 8వ డివిజన్ అధ్యక్షుడు నలుబోలు కార్తీక్, కూచన సునీల్, శ్రీధర్ పాల్గొన్నారు.

**మరోసారి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా**

కాజీపేట : వచ్చే ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గం ప్రజలు మరోసారి ఆశీర్వదించి, గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట 47వ డివిజన్ బాపూజీనగర్‌లో కొమురెల్లి రమేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీతో పాటు పలు యూత్‌ల సభ్యులు, రైల్వే రిటైర్డ్ కార్మికులు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి చీఫ్‌విప్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధికారంలోకి వస్తే మ్యానిఫెస్టోలోని పథకాలు అమలవుతాయన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి దమ్ము, ధైర్యం ఉంటే ప్రజల మధ్యలో ఉండి గెలువాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగరావు, నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, డివిజన్ ఇన్‌చార్జి శిరుమల్ల దశరథం, అధ్యక్షుడు దువ్వ కనకరాజు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు నార్లగిరి రమేశ్, గబ్బెట శ్రీనివాస్, అఫ్జల్, కాటాపురం రాజు, సుంచు కృష్ణ, పాలడుగుల శివకుమార్, మార్యాల కృష్ణ, సిరిల్ లారెన్స్, కొత్త రవి, మనోహర్, నయీంజుబేర్, మైలారం శంకర్, దువ్వ నరేశ్, కాంపెల్లి లక్ష్మణ్, మథిన్, విజయ్‌భాస్కర్, పోగుల శ్రీనివాస్, బొట్టు రాజు, ఇమ్మడి రవి, సునంద్, శ్రీకాంత్, కార్తీక్, పోతుల సాంబయ్య, కొమురవెల్లి శ్రీనివాస్, విజయ్, రాబర్టు, పూర్ణిమ, విజయ, వెంకటేశ్, రాజ్‌కుమార్, దువ్వ యాదగిరి పాల్గొన్నారు.

**ఆంధ్రా తాపీ మేస్త్రీల మద్దతు**

న్యూశాయంపేట : వరంగల్ పశ్చిమ బీఆర్‌ఎస్ అభ్యర్థి చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు హనుమకొండలో స్థిరపడిన ఆంధ్రా తాపీ మేస్త్రీలు సంపూర్ణ మద్దతు తెలిపారు. గ్రేటర్ 49వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళంలో తాము, తమ కుటుంబాలు కారు గుర్తుకే ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే అన్ని సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల మానసా రాంప్రసాద్, మేస్త్రీలు బ్రహ్మయ్య, శ్రీనివాస్, సుబ్బరావు, బంగారు, మాలకొండయ్య, మాధవరావు, నాగేందర్, సురేశ్, నాగరాజు, చిన్న పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న పల్లె లక్ష్మణ్‌గౌడ్

## బీసీలకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం

హనుమకొండ, నవంబర్ 15 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం బాలసముద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో తెలంగాణ గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. బీసీ బిడ్డ దాస్యం వినయ్ భాస్కర్‌ను గెలిపించుకోవాలన్నారు. గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు విద్యాసాగర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వాన్ని అందరూ అభినందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీపతి గోపి గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు రమేశ్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఏకాంతం గౌడ్, సంయుక్త కార్యదర్శి జనగాని వెంకటేశ్వర్లు, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్ల పెల్లి జనార్దన్, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బూర విద్యాసాగర్, లీగల్ అడ్వైజర్ ముసిగుంపుల అంజయ్య, యూత్ అధ్యక్షులు సూరజ్ గౌడ్, బొల్లపెల్లి రవీందర్ గౌడ్, గన్నెబోయిన శరబంధం, బొల్లె పెల్లి సమ్మయ్య, శీలం కరుణాగౌడ్, కటుకూరి నాగరాజు, మార్క రవీందర్, కోనూరు కుమార్, మాచర్ల కుమార్, మొగుళ్ల హరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుందర్‌రాజ్ యాదవ్

## బీసీ బిడ్డ వినయ్‌భాస్కర్‌ను గెలిపించుకుందాం

### కుడా చైర్మన్ సుందర్‌రాజు యాదవ్

హనుమకొండ, నవంబర్ 15 : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీ బిడ్డ దాస్యం వినయ్ భాస్కర్‌ను గెలిపించుకుందామని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలోని కల్యాణి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీసీ విద్యావంతుల సభ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలే కాకుండా అన్ని వర్గాల కోసం పోరాడిన నాయకుడు వినయ్‌భాస్కర్ అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఆయనను గెలిపించుకొని, బీసీల ఐక్యత చాటాలని కోరారు. కాగా, సభకు హాజరైన పలు బీసీ సంఘాల నాయకులు వినయ్‌భాస్కర్‌ను గెలిపించుకుంటామని ఏకగ్రీవంగా తీర్మానాలు అందించారు. ఈ నెల 26న హంటర్‌రోడ్డులోని విష్ణుప్రియాగార్డెన్‌లో బీసీ విద్యావంతుల మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పాక వెంకటేశ్వర్లు, కటకం పెంటయ్య, వడ్నాల నరేందర్, గడ్డం భాస్కర్, తాడిశెట్టి క్రాంతి, ప్రొఫెసర్ సారంగపాణి, వడ్డానం రవీంద్రనాథ్, గంగాపురం వేణుమాధవ్, ఉపేందర్, తుపాకుల రవి, తాడూరి వెంకటేశం, రామగిరి రాజు, పేర్యాల లింగమూర్తి, నారాయణగిరి రాజు, సిరికొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హరిత హోటల్‌లో నేపాల్ రుద్రాక్షల ప్రదర్శన

హనుమకొండ, నవంబర్ 15 : హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఏర్పాటు చేసిన నేపాల్ రుద్రాక్షల ప్రదర్శనను బుధవారం తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేద్ర శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో శివదీక్ష తీసుకున్నవారు నేపాల్ పశుపతినాథ్ సన్నిధి నుంచి తెచ్చిన రుద్రాక్షలను ధరిస్తే అన్ని సమస్యలు తొలిగిపోతాయన్నారు. ఇలాంటి రుద్రాక్షలను హరిత హోటల్‌లో ఓం శ్రీ నేపాల్ రుద్రాక్షల ఆర్గనైజేషన్ నిర్వహకుడు దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27 వరకు ఈ ప్రదర్శన ఉంటుందని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ప్రదర్శనను ప్రారంభిస్తున్న గంగు ఉపేంద్రశర్మ, నిర్వాహకుడు దుర్గా ప్రసాద్

## 'వినయ్‌భాస్కర్‌ను మరోసారి ఆశీర్వదించాలి'

కాజీపేట, నవంబర్ 15 : చీఫ్ విప్, పశ్చిమ బీఆర్‌ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో ఓటర్లు ఆశీర్వదించాలని జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యుడు సుంచు కృష్ణ కోరారు. కాజీపేట 62వ డివిజన్‌లో పాలడుగుల శివకుమార్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సుంచు కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని సోమిడి, రహమత్‌నగర్ తదితర ప్రాంతాల్లో తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బస్వ యాదగిరి, తేలు సారంగపాణి, కాటపురం రాజు, పాలడుగు రామస్వామి, సుంచు అశోక్, పెద్దకాస్ నాగరాజు, ఫర్హాన్, సుంచు రఘురాం, కుమ్మరి రాజేందర్, భిక్షపతి, చిర్ర విజయ, కుమ్మరి రాజ్‌కుమార్, కృష్ణకర్, శ్రీనివాస్, రవి కుమార్, మాచర్ల ప్రభాకర్, చేరాలు, లాయ, రాజు, చార్లెస్, కల్యాణ్, సుధాకర్, నాగరాజు, రాజేశ్, అనిల్, ఇస్తారి, రాజు, శంకర్, అశోక్, శరత్, రవి, కిరణ్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## 10వ డివిజన్ బీఆర్‌ఎస్వీ నూతన కమిటీ ఎన్నిక

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 15 : గ్రేటర్ 10వ డివిజన్ బీఆర్‌ఎస్వీ నూతన ఇన్‌చార్జిగా మహ్మద్ ఫిరోజ్‌ఖాన్, ప్రెసిడెంట్‌గా నుమాన్‌ఖాన్, కార్యవర్గ సభ్యులను బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. బీఆర్‌ఎస్ పార్టీపై అతడి అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాయమాటలను విద్యార్థులు, యువత నమ్మరన్నారు. కార్యక్రమంలో 10వ డివిజన్ అధ్యక్షుడు ఖలీల్, బీఆర్‌ఎస్వీ నాయకులు పస్తం అనిల్, ఉమెరు, షాయాబ్, పిట్టల కల్యాణ్ పాల్గొన్నారు.



నూతన కమిటీని ఎన్నుకుంటున్న ప్రశాంత్

## పోలింగ్ సిబ్బంది రెండో ర్యాండమైజేషన్ పూర్తి

హనుమకొండ, నవంబర్ 15 : హనుమకొండ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి సంబంధించి రెండో ర్యాండమైజషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు జనరల్ అబ్జర్వర్ డాక్టర్ హెచ్ ఎన్ గోపాలకృష్ణ, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ర్యాండమైజేషన్ చేపట్టారు. జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజక వర్గాలు పూర్తిగా, హుజురాబాద్, హుస్నాబాద్, స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట, భూపాలపల్లి నియోజక వర్గాల్లో కొంత పార్టు కలిపి మొత్తం 789 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 3,788 మంది సిబ్బందిని కేటాయించారు. ఇందులో 947 మంది పీవోలు, 947మంది ఏపీవోలు, 1894 మంది ఓపీవోలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి టీమ్‌లో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారని పేర్కొన్నారు. నియోజకవర్గాలకు సంబంధించి ఒక్కోదానికి 5 మహిళా టీమ్‌లు, ఒక యూత్ టీమ్, ఒక దివ్యాంగుల టీమ్ ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, సీపీవో సత్యనారాయణ రెడ్డి, ఎన్ఐసీ అధికారి విజయకుమార్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఆఫీసర్స్ క్లబ్ పాలకవర్గం, మెంబర్లు

## వెంకట రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

హనుమకొండ, నవంబర్ 15 : వరంగల్ ఆఫీసర్స్ క్లబ్ జాయింట్ సెక్రటరీ చెరుకు వెంకట రాజిరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు దొంతి రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వేడుకలో కేక్ కట్ చేసి రాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రేమ్ సాగర్‌రెడ్డి, వ్యాపారవేత్త కేశవరావు, ఎల్ఐసీ జిల్లా క్లబ్ మెంబర్ టీ జనార్దన్ రెడ్డి, మనోహర్, శ్రవణ్, సీనియర్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.